LVPEI
So that all may see

# వార్తలు @
## ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ

జనవరి 2018

## నూతన సంవత్సర శుభాకాంక్షలు

### సమావేశాలు, సదస్సులు & నిరంతర వైద్య విద్య (సిఎంఈ)



'ది ఛాలెంజ్ టు లెర్న్: న్యూ అప్రోచెస్ టు స్టడీ ది ప్రాబ్లం ఆఫ్ స్టెబిలిటీ వర్సెస్ ప్లాస్టిసిటీ ఇన్ ది బ్రెయిన్' అంశంపై ఐఎన్ఎస్ఎ-లియోపోల్డినా సంయుక్త న్యూరోసైన్స్ సదస్సును నవంబర్ 28–29 తేదీలలో ఎల్విపిఇఐ నిర్వహించింది. ఇండియన్ నేషనల్ సైన్స్ అకాడమీ మరియు జర్మన్ అకాడమీ ఆఫ్ సైన్సెస్ లియోపోల్డినా సమర్పించిన ఈ అంతర్ విద్యాసంస్థల సదస్సును జర్మనీలోని యూనివర్సిటీ ఆఫ్ హాంబర్గ్‌కు చెందిన ప్రొఫెసర్ బ్రిజిట్ రోడెర్ మరియు మనేసర్‌లోని నేషనల్ సెంటర్ ఫర్ బ్రెయిన్ రిసెర్చ్‌కు చెందిన ప్రొఫెసర్ నీరజ్ జైన్ సమన్వయపరిచారు.



జాస్తి వి రమణమ్మ పిల్లల నేత్ర సంరక్షణా కేంద్ర 20వ వార్షికోత్సవ చిహ్నంగా నవంబర్ 29–30 తేదీలలో 'ఐ ఆన్ ది ఫ్యూచర్ 2017' నిర్వహించారు. నాలుగు కీలక వర్క్ షాపులు – (ఎ) క్రాస్ టాక్: స్ట్రాబిస్మస్ అండ్ బియాండ్ (బి) సివిఐ (కోర్టికల్ విజువల్ ఇంపెయిర్‌మెంట్) (సి) పీడియాట్రిక్ కార్నియా, మరియు (డి) పీడియాట్రిక్ గ్లకోమా ఇందులో భాగం. 'వాట్ వెంట్ రాంగ్' వంటి సెషన్లు ఆసక్తికరమైన కేసుల వివరణద్వారా ఎల్విపిఇఐ ఫాకల్టీ అనుభవాలనుంచి ప్రతినిధులు ప్రయోజనం పొందారు. ఈ పారస్పరిక ప్రయోగాత్మక సెషన్లలో దేశ విదేశాలనుంచి 300కు పైగా ప్రతినిధులు పాల్గొన్నారు.

"అద్భుతమైన సమావేశం! ఇందులో పాల్గొనడమనేది నా అదృష్టం, గౌరవకరం.'
–అలెక్స్ వి లెవిన్, చీఫ్, పీడియాట్రిక్ ఆప్తల్మాలజీ అండ్ ఆక్యులర్ జెనెటిక్స్, విల్ ఐ హాస్పిటల్



సైట్ లైఫ్ ఇంటర్నేషనల్ సహకారంతో తేజ్ కోహ్లి కార్నియా ఇన్‌స్టిట్యూట్ డిసెంబర్ 11–14 తేదీలలో డిఎస్ఈకె (డెస్మెమెంట్స్ స్ట్రిప్పింగ్ ఎండోథెలియాల్ కెరటోప్లాస్టీ) శస్త్రచికిత్స శిక్షణా వర్క్‌షాప్ నిర్వహించింది. ఇందులో ఎల్విపిఇఐ ట్రెయినీలు ఆరుగురు, నేపాల్, దుబాయ్, వారణాసి మరియు చండీగఢ్ నుంచి నలుగురు మరియు ముగ్గురు పర్యవేక్షకులు పాల్గొన్నారు. ఫాకల్టీలో ఎల్విపిఇఐ నుంచి డా ముఖేష్ తనేజా, డా మురళీధర్ రామప్ప మరియు డా సయన్ బాసు; సియాటెల్ నుంచి డా ఆడ్రీ రొస్తోవ్ మరియు యూనివర్సిటీ ఆఫ్ సియాటెల్ నుంచి మైకేల్ బనిట్ కూడా ఉన్నారు. దీని సమన్వయకర్త సియాటెల్ సైట్ లైఫ్ ఇంటర్నేషనల్‌లోని సర్జన్ ట్రెయినింగ్ అసోసియేట్ నహ్రష్ మజ్వర్.



టాక్ బాక్ వంటి సహాయక సాంకేతికతతో కూడిన స్మార్ట్‌ఫోన్ల ఉపయోగంపట్ల అవగాహన కల్పించడం లక్ష్యంగా దృష్టి కోల్పోయిన ఉపయోక్తలకు ఇన్‌స్టిట్యూట్ ఫర్ విజన్ రీహాబిలిటేషన్ డిసెంబర్ 9వ తేదీన స్మార్ట్ ఫోన్ సులభతపై ఒక వర్క్‌షాప్ నిర్వహించింది. వర్క్‌షాప్‌లో 36మంది పాల్గొన్నారు.



కనురెప్ప, భాష్పగ్రంధి మరియు ఆర్బిట్ ప్రక్రియలలో ఆధునిక అభ్యసనాన్ని అందించే భుబనేశ్వర్ కాడవర్ కోర్సును డిసెంబర్ 9–10 తేదీలలో భుబనేశ్వర్ ప్రాంగణంలో నిర్వహించారు.



హైదరాబాద్ ప్రాంగణంలో డిసెంబర్ 4–7 తేదీలలో ఒక రెటినోపతి ఆఫ్ ప్రీమెచ్యూరిటీ (ఆర్వోపీ) వర్క్‌షాప్ నిర్వహించబడింది.

హైదరాబాద్ ప్రాంగణంలో నవంబర్ 26 తేదీన డా వివేక్-ప్రవీణ్ దవేచే నిర్వహించబడిన 7వ ఎగ్జిట్ కాంపిటెన్సీ శిక్షణా కార్యక్రమంలో వ్యవస్థ అంతటిలోని కాంప్రిహెన్సివ్ ఫెల్లోలకు ఒక రెటీనా లేజర్ వర్క్ షాప్ కూడా చేర్చబడింది.

### కార్యక్రమాలు, వార్తలు & అతిథులు



భువనేశ్వర్‌లోని మిథు తుల్సి ఛన్రాయ్ ప్రాంగణం ఒడిషా రాష్ట్రంలో పిల్లలకు అత్యుత్తమ నాణ్యతగల నేత్ర సంరక్షణను అందించడానికి డిసెంబర్ 5వ తేదీన నేషనల్ హెల్త్ మిషన్ – ఒడిషా రాష్ట్ర ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ విభాగంతో ఒక ఒప్పందంపై సంతకం చేసింది. ఆర్‌బిఎస్‌కె (రాష్ట్రీయ బాల్ స్వాస్థ్య కార్యక్రమ్)లో భాగంగా గత సంవత్సరంలో సంస్థ 700 శుక్ల శస్త్రచికిత్సలు మరియు 85 ఆర్వోపీ (రెటినోపతి ఆఫ్ ప్రీమెచ్యూరిటీ) శస్త్రచికిత్సలు/లేజర్లు చేసింది. అదనంగా, జిల్లా స్థాయి నేత్రవైద్యులకు ఆర్వోపీ పరీక్ష చేయడంలో శిక్షణనిచ్చింది.

### గౌరవాలు & పురస్కారాలు

డా తారాప్రసాద్ దాస్ డిసెంబర్ 8వ తేదీన ఏషియా పసిఫిక్ విట్రియో రెటినల్ సొసైటీ (ఏపివిఆర్ఎస్)లో 'డీకోడింగ్ ఎవిడెన్స్ బేస్డ్ బెస్ట్ ప్రాక్టీసెస్ ఇన్ పోస్ట్-కాటరాక్ట్ సర్జరీ ఎండోఫ్తాల్మిటిస్ ప్రివెన్షన్ అండ్ ట్రీట్‌మెంట్' అంశంపై యాసువోటానో ఉపన్యాసాన్ని వెలువరించారు.

డిసెంబర్ 15–17 తేదీలలో జరిగిన కార్నియా సొసైటీ ఆఫ్ ఇండియా వార్షిక సమావేశం కెరకాన్ 2017లో:

- డా గుళ్ళపల్లి ఎన్ రావును భారతదేశంలో కార్నియా మరియు నేత్రనిధి రంగాలలో ఆయన విశిష్టమైన సహకారానికి లైఫ్‌టైం ఎచీవ్‌మెంట్ పురస్కారాన్ని ఇచ్చి సత్కరించారు.
- డా ముఖేష్ తనేజా తన 'టెలి ఆప్తల్మాలజీ ఇన్ రూరల్ ఐ కేర్'కు ఉత్తమ పోస్టర్ ప్రజెంటేషన్ పురస్కారాన్ని గెలుచుకున్నారు.
- డా భావతరణి ఎం తన 'కెరటోకొనస్ ఇన్ చిల్డ్రన్'కు ఉత్తమ పేపర్ ప్రెజెంటేషన్ పురస్కారాన్ని గెలుచుకున్నారు.

డా ఇందుమతి మరియప్పన్ భారత ప్రభుత్వ బయోటెక్నాలజీ విభాగ ప్రత్యేక 'స్టెమ్ సెల్ రిసెర్చ్ అండ్ రీజనరేటివ్ మెడిసిన్' టాస్క్‌ఫోర్స్ సభ్యులుగా నియమితులయ్యారు.

రోల్స్ రాయస్ భాగస్వామ్యంతో యూకే ప్రభుత్వ చెవెనింగ్ సైన్స్ అండ్ ఇన్నోవేషన్ లీడర్‌షిప్ ఫెల్లోషిప్ (సిఆర్ఐఎస్‌పి)కు ఎంపికయ్యారు. యూకేలోని యూనివర్సిటీ ఆఫ్ ఆక్స్‌ఫర్డ్‌లో ఏప్రిల్ 2018లో ప్రారంభమయ్యే 10వారాల కార్యక్రమానికి భారతదేశం నుంచి 12మంది ఎంపికయ్యారు.

హైదరాబాద్‌లో డిసెంబర్ 1–3 తేదీలలో జరిగిన 4వ వరల్డ్ కాంగ్రెస్ ఆఫ్ పీడియాట్రిక్ ఆప్తల్మాలజీ అండ్ స్ట్రాబిస్మస్ (డబ్ల్యుసిపివోఎస్) సమావేశంలో సుజాత శర్మ 'ఇంపాక్ట్ ఆఫ్ కాంజినీటల్ కాటరాక్ట్ ఆన్ కేర్ గివర్స్ క్వాలిటీ ఆఫ్ లైఫ్'కు ఉత్తమ పోస్టర్ పురస్కారాన్ని గెలుచుకున్నారు. సహ రచయితలు: విజయ కె గోత్వాల్, రమేష్ కేకున్నయ, ప్రీతి పాటిల్ ఛబ్లానీ, అక్షయ్ బడకెరే మరియు రాంకైలాష్ గుజర్.

డా గుళ్ళపల్లి ఎన్ రావు డిసెంబర్ 8–10 తేదీలలో గువహాటిలో జరిగిన ఆప్తల్మాలజికల్ సొసైటీ ఆఫ్ అస్సాం (వోఎస్ఎ) సమావేశంలో 'క్వాలిటీ ఐ హెల్త్ ఫర్ ఆల్: రోల్ ఆఫ్ ఎడ్యుకేషన్, టెక్నాలజీ అండ్ ఇన్నోవేషన్' అంశంపై స్వర్ణోత్సవ ఉపన్యాసాన్ని వెలువరించారు.

ఎపిఎవో వార్షిక కాంగ్రెస్‌ల వైజ్ఞానిక కార్యక్రమాలకు వారి సహకారం మరియు వెచ్చించిన సమయానికి గుర్తింపుగా డా సావిత్రి శర్మ మరియు డా స్వాతి కల్కిలను 2018 ఏషియా-పసిఫిక్ అకాడమీ ఆఫ్ ఆప్తల్మాలజీ (ఎపిఎవో) అఛీవ్‌మెంట్ పురస్కారాలతో సత్కరిస్తారు.

నేత్ర సంరక్షణలో ఉత్తమ ప్రయత్నాలకు ఎల్విపిఇఐ ఇండీవుడ్ మెడికల్ ఎక్సలెన్స్ పురస్కారాన్ని గెలుచుకున్నది. సంస్థ తరపున డిసెంబర్ 4వ తేదీన డా వీరేందర్ ఎస్ సాంగ్వాన్ పురస్కారాన్ని స్వీకరించారు.

నవంబర్ 28–29 తేదీలలో జరిగిన 30వ యూరోబెస్ట్ పురస్కారాల ఆరోగ్య సంరక్షణ శ్రేణిలో ప్రపంచంలోని మొట్టమొదటి 3డి బ్రెయిలీ పజిల్ 'ఫిటల్' కాంస్య పతాకాన్ని గెలుచుకున్నది. సర్వీస్ ప్లాన్ హెల్త్ & లైఫ్ మరియు రావెన్స్ బర్గర్ భాగస్వామ్యంతో ఎల్విపిఇఐ ఈ ఫిటల్‌ను రూపొందించింది. ఎల్విపిఇఐ సృజన సెంటర్ ఫర్ ఇన్నోవేషన్ నిర్వహించిన 'డిజైన్ వర్క్ షాప్'లో డా ఆంథోనీ విపిన్ దాస్ మార్గదర్శంలో డిజైనర్ తానియా జైన్ దీనికి మొట్టమొదట రూపకల్పన చేసారు.

## కార్యక్రమాలు, వార్తలు & అతిథులు



20వ డా సి శ్యామలా భాస్కరన్ ఎండోమెంట్ ఉపన్యాసాన్ని డిసెంబర్ 6వ తేదీన ప్రొఫెసర్ క్లేర్ గిల్బర్ట్ (ఫాకల్టీ ఆఫ్ ఇన్ఫెక్షియస్ అండ్ ట్రాపికల్ డిజీజెస్, మరియు డిపార్ట్‌మెంట్ ఆఫ్ క్లినికల్ రిసెర్చ్, లండన్ స్కూల్ ఆఫ్ హైజీన్ & ట్రాపికల్ మెడిసిన్, యూకే) 'బ్లైండింగ్ ఐ కండిషన్స్ ఆఫ్ ది న్యూబార్న్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ సిగ్నిఫికెన్స్' అనే అంశంపై వెలువరించారు.

డిసెంబర్ 11వ తేదీన రికార్డ్ స్థాయిలో 104 టెలికన్సల్టేషన్లు నమోదు అయ్యాయి. 2017 జనవరిలో ఎల్విపిఇఐ వ్యవస్థలోని అన్ని విజన్ సెంటర్లనూ హైదరాబాద్ ప్రాంగణంతో ఐస్మార్ట్ ఈఎంఆర్ యాప్ ద్వారా అనుసంధానించిన తరువాత ఇది అత్యధికం.



హైదరాబాద్ ప్రాంగణం బిందుమాలిని నారాయణస్వామి, వేదాంత్ భరద్వాజ్ మరియు అనంత్ మీనన్‌లచే మినిస్ట్రల్స్ & బ్లూస్ అనే ఒక సంగీత కార్యక్రమాన్ని డిసెంబర్ 14వ తేదీన నిర్వహించింది.



హైదరాబాద్‌లో డిసెంబర్ 13-14 తేదీలలో స్పెషల్ ఒలంపిక్స్ నేషనల్ రోలర్ స్కేటింగ్ ఛాంపియన్‌షిప్ క్రీడాకారులు 138 మందికి ఒక కంటి పరీక్షా కార్యక్రమం నిర్వహించబడింది. 91మందికి కంటి సమస్యలున్నట్లు గుర్తించారు. అందులో 40మందికి వక్రీకరణ దోషాలకు కళ్ళద్దాలు సూచించారు. 33మందికి సైక్లోపెజిక్ రిఫ్రాక్షన్ చేయించుకొమ్మని సలహా ఇచ్చారు. 18మందికి తదుపరి కంటి సంరక్షణా నిర్వహణను సూచించారు.



అకాడమీ ఫర్ ఐ కేర్ ఎడ్యుకేషన్ 4వ విద్యా దినోత్సవాన్ని డిసెంబర్ 16వ తేదీన కిస్మత్‌పూర్ ప్రాంగణంలోని బ్రియన్ హోల్డెన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఆప్టోమెట్రీ అండ్ విజన్ సైన్సెస్‌లో జరుపుకున్నది. ఈ కార్యక్రమంలో వ్యవస్థ అంతటిలో శిక్షణపొందిన ఆప్తల్మాలజిస్టులు, ఆప్టోమెట్రిస్టులు, విజన్ టెక్నీషిన్లు, ఆప్తాల్మిక్ నర్సింగ్ అసిస్టెంట్లు మరియు డిప్లొమా ఇన్ ఐ హెల్త్ మేనేజ్‌మెంట్ మరియు డిప్లొమా ఇన్ కమ్యూనిటీ ఐ హెల్త్ పట్టభద్రులు 253మంది తమ పట్టాలను అందుకున్నారు.




కార్నియా సొసైటీ ఆఫ్ ఇండియా వార్షిక సమావేశం 'కెరకాన్ 2017' సందర్భంగా తేజ్ కోహ్లి కార్నియా ఇన్‌స్టిట్యూట్ కెరథన్ నిర్వహించింది. డిసెంబర్ 16వ తేదీన జరిగిన ఈ 5 కి.మీ. పరుగులో నివారించగల కార్నియా అంధత్వ నిర్మూలనకై దేశవిదేశాల ప్రముఖ కార్నియా సర్జన్లు పాల్గొన్నారు.



శ్రీ శివరాం, సర్టిఫైడ్ పిఎంపి & పిఎంఐ-ఎసిపి (ఎజైల్ సర్టిఫైడ్ ప్రాక్టీషనర్); సృజన ఇంజనీరింగ్ బృందం ఎలక్ట్రానిక్ మెడికల్ రికార్డ్ల విభాగం (ఈఎంఆర్) మరియు ఇన్ఫర్మేషన్ సర్వీసెస్ విభాగం (ఐఎస్‌డి) సిబ్బందికి 'అజైల్ మెథడాలజీస్ టు ఇంప్రూవ్ ప్రొడక్టివిటీ' అంశంపై అతిథి ఉపన్యాసం; 30 నవంబర్

డా మధుర ఎ తంహాన్కర్, అసోసియేట్ ప్రొఫెసర్ ఆఫ్ ఆప్తల్మాలజీ, యూనివర్సిటీ ఆఫ్ పెన్సెల్వేనియా; అతిథి ఉపన్యాసం: 'రేడియేషన్ ఆప్టిక్ న్యూరోపతి'; 18 డిసెంబర్

ప్రొఫెసర్ మార్క్ జె మన్నిస్, ఛైర్ ఆఫ్ ఆప్తల్మాలజీ & ప్రొఫెసర్, కార్నియా అండ్ ఎక్స్‌టర్నల్ డిజీసెస్, రిఫ్రాక్టివ్ సర్జరీ అండ్ యూవియైటిస్, లేజర్ విజన్ కరెక్షన్ సర్వీసెస్ - డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఆప్తల్మాలజీ అండ్‌విజన్ సైన్స్, ఆప్తల్మాలజీ క్లినిక్, కాలిఫోర్నియా, యూఎస్‌ఏ; అతిథి ఉపన్యాసం: 'డెవలప్‌మెంట్ ఆఫ్ సర్జరీ ఫర్ కెరటోకొనస్ ఓవర్ ది పాస్ట్ సెంచరీ'; 15 డిసెంబర్

డా మరియన్ ఎస్ మెక్డాన్యూ, నార్త్ షోర్ మెడికల్ గ్రూప్ - ఆప్తల్మాలజీ, కార్నియా/రిఫ్రాక్టివ్ సర్జరీ, కాటరాక్ట్ సర్జరీ; అతిథి ఉపన్యాసం: 'వాట్స్ న్యూ ఇన్ బ్లెఫారిటిస్ అండ్ డ్రై ఐ థెరపీ?'; 15 డిసెంబర్

డా అమిత్ రుగ్వేది, క్వీన్స్ లాండ్ యూనివర్సిటీ ఆఫ్ టెక్నాలజీ, బ్రిస్బేన్; అతిథి ఉపన్యాసం: 'ది రోల్ ఆఫ్ నాయిస్ అన్ రాడ్ సిగ్నలింగ్ ఇన్ ది విజువల్ పాత్వేస్'; 29 డిసెంబర్

## వార్షికోత్సవాలు

తేజ్ కోహ్లి కార్నియా ఇన్‌స్టిట్యూట్ (టికెసిఐ) తన రెండవ వార్షికోత్సవాన్ని డిసెంబర్ 11వ తేదీన జరుపుకున్నది. కీలకోపన్యాసాన్ని డా పాల్ దుబోర్డ్ (క్లినికల్ ప్రొఫెసర్, డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఆప్తల్మాలజీ & విజువల్ సైన్సెస్, యూనివర్సిటీ ఆఫ్ బ్రిటీష్ కొలంబియా; స్థాపకులు, ఐసైట్ ఇంటర్నేషనల్) వెలువరించగా, పురోగతిని ప్రస్ఫుటంగా చూపిస్తూ టికెసిఐ ఫాకల్టీ ప్రదర్శనలను ఇచ్చారు.



జాస్తి వి రమణమ్మ పిల్లల నేత్ర సంరక్షణా కేంద్రం నవంబర్ 30వ తేదీన జరుపుకున్న 20వ వార్షికోత్సవంలో ప్రముఖ దాతలు, ఆప్తల్మాలజిస్టులు, ఆప్టోమెట్రిస్టులు, రోగి సంరక్షణా సిబ్బంది మరియు కేంద్రం రెండు దశాబ్దాల ప్రయాణంలో భాగస్తులైన అతిథులు పాల్గొన్నారు. ఎల్విపిఇఐలోని ఛైల్డ్ సైట్ ఇన్‌స్టిట్యూట్ నిధుల భాగస్వామి, అమెరికాలోని లాటర్ డే సెయింట్ ఛారిటీస్ కార్యక్రమ నిపుణులు శ్రీ స్టీవ్ డోట్ తన అభిప్రాయాలను పంచుకోగా, అమెరికాలో ఫిలడెల్ఫియాలోని విల్స్ ఐ హాస్పిటల్ అధ్యక్షులు డా అలెక్స్ లెవిన్ కీలకోపన్యాసాన్ని ఇచ్చారు.

## ప్రారంభోత్సవాలు

ఎల్విపిఇఐ 17వ ద్వితీయ శ్రేణి కేంద్రమయిన నాట్కో ఐ సెంటర్ రంగారెడ్డి జిల్లాలోని కొత్తూరులో డిసెంబర్ 2వ తేదీన తెలంగాణా ప్రభుత్వ నీటిపారుదల, మార్కెటింగ్ మరియు శాసన వ్యవహారాల మంత్రి టి హరీష్ రావుచే ప్రారంభించబడింది. తెలంగాణా ప్రభుత్వ ఆరోగ్య శాఖామంత్రి శ్రీ సి. లక్ష్మారెడ్డి మరియు షాద్‌నగర్ విధానసభ సభ్యులు శ్రీ వై అంజయ్య యాదవ్ గౌరవ అతిథులు. నాట్కో ఫార్మా లిమిటెడ్ ఉపాధ్యక్షులు మరియు సీఈవో శ్రీ రాజీవ్ నన్నపనేని మరియు నిధుల భాగస్వామి అయిన నాట్కో ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ శ్రీ వెంకయ్య చౌదరి నన్నపనేని కూడా కార్యక్రమంలో పాల్గొన్నారు.





## వార్షికోత్సవాలు

1 డిసెంబర్: నందిపేట విజన్ సెంటర్, ఆదిలాబాద్ జిల్లా, తెలంగాణా; 13వ వార్షికోత్సవం

2 డిసెంబర్: నవీపేట విజన్ సెంటర్, ఆదిలాబాద్ జిల్లా, తెలంగాణా; 13వ వార్షికోత్సవం

13 డిసెంబర్: అర్జున్ వనే ఐ సెంటర్, బెర్హంపూర్, గంజాం జిల్లా, ఒడిషా; 2వ వార్షికోత్సవం

13 డిసెంబర్: శృంగవరపుకోట & చోడవరం విజన్ సెంటర్లు, విశాఖపట్టణం జిల్లా, ఆంధ్రప్రదేశ్; 7వ వార్షికోత్సవం

13 డిసెంబర్: మలియపుట్టి & పైడిభీమవరం విజన్ సెంటర్లు, శ్రీకాకుళం జిల్లా, ఆంధ్రప్రదేశ్; 4వ వార్షికోత్సవం

17 డిసెంబర్: గుళ్ళపల్లి ప్రతిభారావు ఇంటర్‌నేషనల్ సెంటర్ ఫర్ రూరల్ ఐ కేర్ (జిపిఆర్ఐసిఆర్ఈ), కిస్మత్‌పూర్; 19వ వార్షికోత్సవం

17 డిసెంబర్: మైలవరం విజన్ సెంటర్, కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్; 5వ వార్షికోత్సవం

18 డిసెంబర్: జన్నారం విజన్ సెంటర్, ఆదిలాబాద్ జిల్లా, తెలంగాణా; 9వ వార్షికోత్సవం

20 డిసెంబర్: భోస్లే గోపాల రావు పాటిల్ ఐ సెంటర్, ముధోలు, నిర్మల్ జిల్లా, తెలంగాణా; 21వ వార్షికోత్సవం

20 డిసెంబర్: టెక్కలి విజన్ సెంటర్, శ్రీకాకుళం జిల్లా, ఆంధ్రప్రదేశ్; 4వ వార్షికోత్సవం

23 డిసెంబర్: పలమనేరు విజన్ సెంటర్, చిత్తూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్; 1వ వార్షికోత్సవం

24 డిసెంబర్: రాయచోటి విజన్ సెంటర్, కడప జిల్లా, ఆంధ్రప్రదేశ్; 1వ వార్షికోత్సవం

27 డిసెంబర్: వివేకానంద విజన్ సెంటర్, రామకృష్ణ మఠ్, హైదరాబాద్, తెలంగాణా; 4వ వార్షికోత్సవం

27 డిసెంబర్: జైనూర్ విజన్ సెంటర్, ఆసిఫాబాద్ జిల్లా, తెలంగాణా; 10వ వార్షికోత్సవం

28 డిసెంబర్: నరసాయపాలెం విజన్ సెంటర్, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్; 3వ వార్షికోత్సవం

29 డిసెంబర్: కొత్తవలస విజన్ సెంటర్, విజయనగరం జిల్లా, ఆంధ్రప్రదేశ్; 6వ వార్షికోత్సవం

29 డిసెంబర్: కె కోటపాడు & కాసింకోట విజన్ సెంటర్లు, విశాఖపట్టణం జిల్లా, ఆంధ్రప్రదేశ్; 6వ వార్షికోత్సవం

30 డిసెంబర్: మందాస విజన్ సెంటర్, శ్రీకాకుళం జిల్లా, ఆంధ్రప్రదేశ్; 5వ వార్షికోత్సవం

31 డిసెంబర్: నేకరికల్లు విజన్ సెంటర్, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్; 1వ వార్షికోత్సవం


**ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ**

కల్లం అంజిరెడ్డి ప్రాంగణం, హైదరాబాద్
టెలిఫోన్ : 91 40 39892020
సిటి సెంటర్: 91 40 39171600/39171601
ఈ-మెయిల్ : info.hyd@lvpei.org

శ్రీ మిథు తుల్సి ఛాన్రాయ్ ప్రాంగణం
పాటియా, భువనేశ్వర్
టెలిఫోన్: 91 674 3989202
ఈ-మెయిల్: info.bbsr@lvpei.org

జి ఎం ఆర్ వరలక్ష్మి ప్రాంగణం, విశాఖపట్నం
టెలిఫోన్: 91 891 3984555
ఈ-మెయిల్: info.vizag@lvpei.org

కోదే వెంకటాద్రి చౌదరి ప్రాంగణం
తాడిగడప, విజయవాడ
టెలిఫోన్: 91 866 3062020
ఈ-మెయిల్: KVC-appointment@lvpei.org